ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి ఒడిశా , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటిం చి, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేస్తారు.
2. అంతర్జాతీయ సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో , భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే అన్ని దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకుంటోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
3. దేశ వ్యాప్తంగా రేపు జరిగే నీట్ జాతీయ అర్హత , ప్రవేశ పునఃపరీక్షను ఎ లాంటి ఆటంకాలు లేకుండా , నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి పూర్తి సన్నద్ధతతో ఉన్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది.
4. **** భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరిగే మూడో మ్యాచ్ ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతుంది.

**PM-ODISHA WB VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు నుండి ఒడిశా , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటిస్తారు. ఒడిశాలో ని మయూర్‌భంజ్ జిల్లాలోని పహాడ్‌పూర్ గ్రామంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 68వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటారు. ఇద్దరు నేతలు కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని సంతాలీ జాహెరా , హో జాహెరా పవిత్ర వనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేయడంతో

పాటు, స్థానిక స్కిల్ సెంటర్ , పహాడ్‌పూర్ పాఠశాలను సందర్శిస్తారు. అనంతరం మయూర్‌భంజ్ జిల్లాలోని రైరంగ్‌పూర్‌లో మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యుత్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు , రోడ్డు కనెక్టివిటీ , తాగునీరు, ఆరోగ్యం, విద్య, పర్యాటకం, నీటిపారుదల వంటి కీలక రంగాలకు చెందిన 47 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

అనంతరం, పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మోదీ హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగే పశ్చిమ బెంగాల్ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి దేశానికి అంకితం చేయడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు పునాది రాయి వేస్తారు. ఇదే వేదిక నుండి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత నిధులను విడుదల చేస్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 18 వేల 880 కోట్ల రూపాయలకు పైగా ని ధులను నేరుగా జమ చేస్తారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన , డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగమైన అగ్రి స్టాక్ , నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ , ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన వంటి కీలక కేంద్ర వ్యవసాయ పథకాలను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

NSD

**RAJNADH SINGH**

భారతదేశ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తి 2014లో 46 వేల కోట్లు ఉండగా...గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 1 లక్షా 78 వేల కోట్లకు పైగా పెరిగిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన భారతీయ రక్షణ పరికరాలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా, 2014కు ముందు కేవలం 1000 కోట్లుగా ఉన్న రక్షణ ఎగుమతులు ఇప్పుడు దాదాపు 40 వేల కోట్లకు పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లోని అంబాజారిలో ఉన్న యంత్ర ఇండియా లిమిటెడ్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో 10 వేల టన్నుల సామర్థ్యం గల అత్యాధునికమైన అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్

ప్రెస్'కు  రాజ్ నాథ్ సింగ్ శంకుస్థాపన  చేశారు. ఈ సందర్భంగా రాజ్ నా థ్ సింగ్ మాట్లాడుతూ...  ప్రధాన రక్షణ పరికరాలు తరచుగా అందరి దృష్టిని ఆకర్షించినప్పటికీ, యుద్ధ ఆయుధాల సామర్థ్యాన్ని, పనితీరును మెరుగుపరచడంలో వాటిలో ఉపయోగించే చిన్న విడిభాగాలు కూడా అంతే కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**S/B – RAJNADH SINGH**

ఈ కొత్త అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ ప్రెస్ ద్వారా తయారయ్యే విడిభాగాలు కేవలం రక్షణ పరికరాలకే కాకుండా, రైల్వే ఇస్రో, డీఆర్‌డీఓ వంటి సంస్థలు ఉపయోగించే యంత్రాలలో కూడా వినియోగించవచ్చని ఆయన తెలిపారు.

**NSD**

## DEFENCE HYDERABAD

హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ సమీపంలో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్'ను అభివృద్ధి చేసేందుకు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - MRDC కి  రక్షణ శాఖ అనుమతినిచ్చింది. గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్‌లో ఉన్న రక్షణ శాఖ భూమిని దీని కోసం వినియోగించుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు ఆ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ వద్ద ప్రతిష్టాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులను చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

## NTA-EXAM PREPAREDNESS

దేశ వ్యాప్తంగా రేపు  జరిగే నీట్  జాతీయ అర్హత , ప్రవేశ పునఃపరీక్షను ఎ లాంటి  ఆటంకాలు లేకుండా,  నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి పూర్తి సన్నద్ధతతో ఉన్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ  తెలిపింది. దేశవ్యాప్తంగా  551 నగరాల్లో, అలాగే విదేశాల్లోని 14

నగరాల్లో మొత్తం 22.79 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్ష ను రాయనున్నారు . పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు వివిధ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు NTA స్పష్టం చేసింది. సీసీటీవీ నిఘా , బయోమెట్రిక్ వెరిఫికేషన్, పరీక్షా సామగ్రిని తరలించడానికి పోలీసు ఎస్కార్ట్ తో కూడిన జీపీఎస్ ఆధారిత వాహనాలు , సీల్డ్ ప్రోటోకాల్స్ కింద నిర్దేశిత ప్రాంతాలకు అత్యంత సురక్షితంగా గోప్యత కలిగిన పత్రాలను చేరవేయడం వంటి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. వీటితో పాటు , తప్పుడు ప్రచారాలను అరికట్టడానికి , అక్రమాలకు తావులేకుండా చేయడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై కూడా నిరంతర నిఘా ఉంచుతున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది.

**NSD**

**JAISHANKAR - INDIA US FORUM**

అంతర్జాతీయ సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో , భారత్ తన జాతీయ ప్రయోజనాలు, స్వయం ప్రతిపత్తిని కాపాడుకుంటూనే అన్ని దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. న్యూఢిల్లీలో నిన్న సాయంత్రం జరిగిన 'ఇండియా-యూఎస్ ఫోరమ్ 2026'లో మంత్రి ప్రసంగిస్తూ... రెండు దేశాల మధ్య ఉన్న కొన్ని సంక్లిష్టమైన సవాళ్లను అధిగమిస్తూనే , భారత్-అమెరికా భాగస్వామ్యం అన్ని రంగాలలో మరింత లోతుగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారత్ ఎదుగుతున్న కొద్దీ, దేశ ప్రయోజనాలు మరింత విస్తృతంగా , వైవిధ్యభరితంగా మారుతాయని జైశంకర్ తెలిపారు.

NSD

**GOVT---12-YEARS---EMPOWERED-INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 12 ఏళ్లలో , ప్రభుత్వం సాంకేతిక రంగంలో నిర్మాణాత్మక మార్పులను తీసుకువచ్చింది. శక్తివంతమైన దేశ నిర్మాణంలో సెమీకండక్టర్ రంగంలో అభివృద్ధి, అంతరిక్ష రంగ స్టార్టప్‌ల వృద్ధి అనేవి రెండు కీలకం గా నిలిచాయి.

వ్యూహాత్మక విధానపరమైన మార్పుల ద్వారా, సెమీకండక్టర్ రంగానికి సంబంధించిన ఆశయం వాస్తవ తయారీ , డిజైన్ యూనిట్ల రూపంలో కార్యరూపం దాల్చింది. జాతీయ భద్రత , ఆర్థిక పటిష్టత, డిజిటల్ సార్వభౌమాధికారం , భవిష్యత్తు పోటీతత్వానికి సెమీకండక్టర్లు పునాదిగా ఉన్నాయి. సిలికాన్ ఫ్యాబ్స్ , కాంపౌండ్ సెమీకండక్టర్ కేంద్రాలు , అసెంబ్లీ, టెస్టింగ్ యూనిట్లు , అలాగే చిప్ డిజైన్ కోసం 50 శాతం వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ , 76 వేల కోట్ల రూపాయల భారీ వ్యయంతో డిసెంబర్ 2021లో 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ ' ప్రారంభించారు. సాంకేతిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి , నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని రూపొందించడానికి, పరిశ్రమల నేతృత్వంలోని పరిశోధన , శిక్షణా కేంద్రాలకు వెయ్యి కోట్ల రూపాయలను కేటాయిస్తూ ప్రభుత్వం 'సెమీకండక్టర్ మిషన్ 2.0'ను ప్రారంభించింది. సెమీకండక్టర్ మిషన్ 2.0 గురించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... మిషన్ 1.0 ఈ సంక్లిష్ట పరిశ్రమకు అవసరమైన ప్రాథమిక పునాదులను విజయవంతంగా ఏర్పాటు చేయగా, మిషన్ 2.0 ఈ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుంది.

NSD

**SHAH - KOLHAPUR VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు కొల్హాపూర్ , ఇచల్ కరంజి ప్రాంతాల్లో పర్యటి స్తారు. పర్యటనలో భాగంగా మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు , అలాగే పశ్చిమ మహారాష్ట్ర దేవాలయ అభివృద్ధి ప్రణాళిక కింద ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ ప్రాజెక్టులను సమీక్షిస్తారు. అనంతరం కొల్హాపూర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగిస్తారు. అనంతరం ఇచల్ కరంజిలో జనతా సహకారి బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభించడంతో పాటు , ఒక సహకార చక్కెర కర్మాగారం పేరు మార్పిడి , విస్తరణ కార్యక్రమాల్లో పాల్గొంటారు. చివరగా ఇ చల్ కరంజిలోని కల్లప్పన్న ఆవాడే టెక్స్‌టైల్ పార్క్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ రైతు సదస్సును ఉద్దేశించి హోంమంత్రి అమిత్ షా ప్రసంగిస్తారు.

NSD

**MORN. VIVEK AGGARWAL-FATF**

భారతదేశానికి చెందిన వివేక్ అగర్వాల్ 2026-27 కు అంతర్జాతీయ ఆర్థిక నిఘా సంస్థ (FATF) తదుపరి ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. జూలై 2025 నుండి ఈ పదవిలో ఉన్న గైల్స్ థామ్సన్ స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. అగర్వాల్ ప్రస్తుతం భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా పని చేస్తున్నారు. FATF మనీలాండరింగ్ , ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడా న్ని ఎదుర్కోవడానికి ప్రపంచ ప్రమాణాలను నిర్దేశించే సంస్థ. భారతదేశం 2010 నుండి FATFలో సభ్యదేశంగా ఉంది. అగర్వాల్ ఎంపిక భారతదేశానికి ఒక గొప్ప విజయంగా విదేశాంగ శాఖ పేర్కొంది.

NSD

**CRICKET IND VS AFG**

భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో మూడో, చివరి వన్డే మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభ మవుతుంది. ఇప్పటికే 2-0 తో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు , ఈ మ్యాచ్ కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

NSD

**TRIPTI MP-I 20-06-2026**

**PM-ODISHA WB VISIT**

Prime Minister Narendra Modi will be on a visit to Odisha and West Bengal from today. In Odisha, he will join President Droupadi Murmu at Pahadpur village in Mayurbhanj district, on the occasion of the President's 68th birthday. The President and Prime Minister will visit Pahadpur village in Mayurbhanj district and offer prayers at sacred groves Santhali Jahera and Ho Jahera, Skill Centre and Pahadpur School. Later, they will participate in a programme at Rairangpur in Mayurbhanj district, marking

the completion of two years of the Mohan Charan Majhi-led state Government. During the programme, they will inaugurate and lay foundation stone of various development projects worth over 47 thousand crore rupees. The projects span key sectors including energy, industrial infrastructure, road connectivity, drinking water, health, education, tourism and irrigation.

During his two day visit to West Bengal, Prime Minister Modi will participate in Paschimbanga Divas (West Bengal Day) celebrations at Tarakeswar in Hooghly district today. He is also scheduled to launch, dedicate to the nation and lay the foundation stone of multiple development projects in West Bengal. Mr Modi will release the 23rd installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN). Under this, more than 18 thousand 880 crore rupees will be transferred directly into the bank accounts of over 9.44 crore farmers across the country. The Prime Minister also roll out several key Central Agricultural Schemes in West Bengal including Pradhan Mantri Fasal Bima Yojana, Agri Stack as part of the Digital Agriculture Mission, National Mission on Natural Farming and Pradhan Mantri Dhan-Dhaanya Krishi Yojana.

Tomorrow, Prime Minister Modi will participate in the 12th International Yoga Day celebration in Kolkata at around 6:30 AM. He will also commission three indigenously designed and built naval ships - INS Dunagiri, INS Sanshodhak and INS Agray at Syama Prasad Mookerjee Port, Kolkata.

**CB/ PRIYA/0523**

**TRIPTI::JAIRAJ MP-I 20.06.2026**

**SHAH - KOLHAPUR VISIT**

Union Home Minister Amit Shah is on a visit to Kolhapur and Ichalkaranji today. He will inaugurate various development works in the precincts of the Mahalaxmi Temple and review development projects being undertaken under the Western Maharashtra Temple Development Plan in the temple area. Mr. Shah will address a public meeting at the Police Parade Ground in Kolhapur. Later, he will inaugurate the new building of Janata Sahakari Bank in Ichalkaranji and participate in a programme marking the renaming and expansion of a cooperative sugar factory. The Union Home Minister will also address a farmers’ gathering at the Kallappanna Awade Textile Park Ground in Ichalkaranji.

**<<>> MADHAV JAYBHAYE/PUNE/MAIL/0546**

**TRIPTI MP-I 20.06.2026**

**MORN. VIVEK AGGARWAL-FATF**

India's senior bureaucrat Vivek Aggarwal has been selected as the next Vice-President of the Financial Action Task Force (FATF) for the 2026-27 term. He will succeed Giles Thomson of the United Kingdom. Mr Aggarwal, currently serving as Secretary in the Ministry of Culture, earlier headed the Indian delegation to the FATF and played a key role in India's engagement with the global anti-money laundering and counter-terror financing watchdog. The decision was taken during the FATF Plenary held from 17th to 19th June.

The Ministry of External Affairs has termed Mr Aggarwal's selection a major win for India. In a social media post, the Ministry said the appointment reinforces India's commitment to combating terrorism financing and illicit financial networks. It added that Mr Aggarwal's experience as former Head of India's FATF delegation and former Director of FIU-IND will help advance the FATF's mandate of safeguarding financial integrity.

During the Plenary, members reviewed global efforts to combat money laundering, terrorist financing and proliferation financing. Bosnia and Herzegovina and Iraq were placed under increased monitoring, while Algeria and Namibia were removed from the FATF grey list after completing their action plans.

The Plenary also appointed Giles Thomson as the next FATF President. He will succeed Elisa de Anda Madrazo of Mexico. The Financial Action Task Force is the global standard-setting body for combating money laundering, terrorist financing and proliferation financing. India has been a member of the FATF since 2010.

**<><><> VISHNU/SUPARNA/ CB/0445**

**TAPAN DP-I 19.06.2026**

**NTA-EXAM PREPAREDNESS**

The National Testing Agency (NTA) today said that it is fully prepared for the smooth, fair and transparent conduct of the National Eligibility Cum Entrance Test (NEET) UG 2026 re-examination, which scheduled for the upcoming Sunday. In a statement, NTA said that the exam will be conducted across 551 cities in India and 14 cities abroad for over 22.79 lakh candidates. The agency noted that more than two lakh personnel,

including observers, coordinators, police forces and administrators, have been deployed. The NTA noted that multi-layered security framework has been put in place to ensure a fair and transparent examination. It include CCTV surveillance, Aadhaar-based biometric verification, GPS-enabled vehicles with police escort for movement of examination materials and end-to-end secure handling of confidential materials to designated locations under sealed protocols. The agency added that active monitoring of social media platforms is being undertaken to curb misinformation and prevent malpractice.

**SAKLEN/2014 HRS**

**TRIPTI MP I 20.06.2026**

**JAISHANKAR - INDIA US FORUM**

External Affairs Minister Dr S Jaishankar has stressed that India must optimise relationships across geographies while pursuing its national interests, strategic autonomy and multipolarity in a turbulent world. Speaking at the India-US Forum 2026 in New Delhi last evening, Dr Jaishankar spoke about the deepening India-US partnership across domains even as both nations navigate its issues and complexities. He added that as India rises, its interests will expand and diversify.

<><>CB/Suparna/0502

**TRIPTI MP-II 20.06.2026**

**CRICKET IND VS AFG**

In Cricket, the third and final ODI between India and Afghanistan will be played at the MA Chidambaram Stadium in Chennai this afternoon. The match is scheduled to begin at 1:30 PM. The hosts have already secured the series with a 2-nil lead and will be aiming to complete a clean sweep of the three-match series. Meanwhile, fast bowler Harshit Rana has joined the Indian squad for the final ODI after recovering from a knee injury.

The Shubhman Gill-led side won the opening ODI by seven wickets in Dharamshala. The rain-affected match was reduced to 25 overs per side. India then claimed a comfortable 170-run victory in the second ODI in Lucknow, with centuries from captain Shubman Gill and Ishan Kishan.

Earlier in the tour, India also defeated Afghanistan in the one-off Test match by an innings and 300 runs inside three days.

**<><><> RR/NET/0506**